# మీ ఇంటి శ్రీదేవి

'నవగిరినంద'

శ్రీ వెంకట్రామయ్యగారికి నమస్కారాలతో........

మా అమ్మాయిని "పెళ్ళిచూపుల"కోసం మీరు ఈ నెల పదిహేనవ తేదీనాడు వస్తామని వ్రాస్తూ, మా అమ్మాయి గురించి కాస్త పరిచయం వివరాలు రెండు వ్రాయమన్నారు. మీ అబ్బాయిని గురించీ రెండు ముక్కలు వ్రాశారు. గనుక నేనూ వ్రాయవలసిందే. దానికి తగిన అవకాశం పెట్టి వ్రాసినందుకు కృతజ్ఞుణ్ణి.

ఒక వ్యాపారి తన కొట్టులో కొనే వస్తువులు బాగుంటాయనే చెప్తాడు. అలాగే పెళ్ళి కొనుగోలూనూ అని నేను అనుకోలేను. వ్యాపారి ఇచ్చే రశీదులో "ఒకసారి కొన్న వస్తువులు ఏ కారణం చేతా తిరిగి తీసుకోబడవు" అని వుంటుంది. పెళ్ళిలో అలా కాదు. పుట్టిల్లు మెట్టినిల్లుల పరస్పర ఇచ్చిపుచ్చుకొనే వ్యవహార సంబంధాలు అభివృద్ధిచెందుతూ పోతుంది, అలాగే పోవాలి కూడా.

గనుక కన్యాపితనైన నేను కొన్ని వివరాలను మీకు విశదపరచడమే మంచిది.

మీకు ఇది మొదటి పెళ్ళి చూపు అయివుండదు. దీనికి ముందు అనేకం కాకపోయినా, ఒకటీ, రెండు పెళ్ళి చూపులు చూసే వుండవచ్చు. "ఈ పిల్ల వద్దు" అని అబ్బాయే చెప్పివుంటాడు. "ఇది మూగది" "ఇది మహా మాటకారి" ఇలా ఏదో ఒక లోపం మీకు కనిపించే వుంటుంది. బహుశా ఇవన్నీ ముందు తెలుపకుండా అక్కడికి పోయినందువలన వచ్చివుంటాయి. ఈ విధంగా అనేక చోట్లు తిరిగి చాలురా బాబూ అనిపిస్తే మా అబ్బాయికి నచ్చితే చాలు, నామకార్థం ఓ పెళ్ళి చూపులు జరిపించి చేసేస్తాం అనే ధోరణికి వచ్చేవాళ్ళు వున్నారు.

అబ్బాయికి మట్టుకు నచ్చాలంటే, అమ్మాయి అతని ఊహా సుందరిగా కనిపించాలి. ఎవరి దృష్టిలోని ఊహాసుందరి ఎలా వుంటుందని ఎవరికి తెలుసు? "తను వలచినదే రంభ" అంటారు కద? దాని కోసం మంచి ముస్తాబు చేసుకొని మేం సిద్ధమై ఉండాలన్న అభిప్రాయంతో మీరు కొద్ది రోజుల అవకాశం ఇచ్చారేమో?

న్యాయమే. తొందరపడి అకస్మాత్తుగా పెళ్ళి చూపులకు పోతే ఆ పిల్ల ఎలా కనుపించునో? తల వెంట్రుకలు గాలిలో ఎగురుతూ కాళీలా కనిపించవచ్చు. ఇంటి పిల్లలతో తగవులాడుతూ వుండవచ్చు. కర్కశ స్వరంతో ఏ సినిమా పాటో పాడుతూ వుండవచ్చు. మీరు గేటు దాటుతూ

---

*పెళ్ళి చూపుల తతంగంలో ఎవరమ్మాయి వారికి సుగుణాల రాశి, కాని నిజా నిజాలు తర్కిస్తే....*


---

ఆ కంఠస్వరం విని వెనుదిరిగి వెళ్ళనూ వచ్చు. కారణమేమంటే అలాంటి పిల్లే మీ ఇంటిలోనూ వుండవచ్చు. మీరు కోరేది మీ ఇంటికి వచ్చే పిల్ల మహాలక్ష్మి స్వరూపిణిగా వుండాలనే కదా?

ఈ సందర్భంలో ఒక కన్నడ సామెత జ్ఞాపకం వస్తుంది. "కలిని ఇచ్చి సిరిని తెచ్చుకోవాలి"(కలినకొట్టు సిరీన తరోదు) అని. 'కలి' అంటే దారిద్ర్య దేవత. 'సిరి' అంటే లక్ష్మి. అందరికీ తమ ఇంటి అమ్మాయిలు దరిద్ర దేవతలు, పరాయి ఇంటి అమ్మాయిలు మహాలక్ష్ములు. కాని పిల్లను చూచుటకు వస్తారుకదా? మన పిల్ల దారిద్ర్య దేవతలా కనిపించకూడదే అనుకొని తమ పిల్లకు కొన్ని ప్రత్యేక అలవాట్లు నేర్పించవలసి వస్తుంది. "వచ్చే వాళ్ళను కళ్ళప్పగించి చూడకు. ముఖంలో సిగ్గు బాగా కనపడాలి సుమా. అడిగిన ప్రశ్నకు బెదరకుండా, మరీ గండు బీరిగానూ వుండక బదులివ్వాలి తెలిసిందా? పలానా పాట పలానా విధంగా పాడాలి. స్వరం ఇలాంటి స్థాయిలో వుండాలి...."

ఇటువంటి అనేక విధాలుగా రిహార్సల్ చేయించి పెట్టారు. ఆ రోజు అమ్మాయికి ప్రత్యేకమైన వేషం వేస్తారు. ఇలా జరుగుతుంది పెళ్ళి చూపుల నాటకం. పిల్లవాడికీ, పిల్లవాడి అక్కా చెల్లెళ్ళకూ, వాడి తలి





పాతలో వున్న మంచిని ఆధారం చేసుకొని చెడును విసర్జిస్తూ ముందుకు సాగిపోవటం ఉత్తమ మానవుని లక్షణం.

—కారల్ మార్క్స్

* * *

మనకు సంభవించే రెండు రకాల ఆపత్తులు ఒకటి మనకు పట్టిన దురదృష్టం, రెండవది మరొకడికి పట్టిన అదృష్టం.

—లా బ్రుయురీ

* * *

"అయ్యో! ఇది చాలా సంవత్సరాలకి కాని పూర్తికాదు" అని భయపడి యువకుడు విడిచేసిన కార్యాలకే, వృద్ధుడు ఇష్టపూర్వకంగా పూనుకొని సాధిస్తాడు.

—సోమర్ సెట్ మామ్

* * *

ఏమీ లేనివాడికి కూడా కాలం మిగులుతుంది.

—గ్రాసియోన్

* * *

జీవితం చివరలో చిమ్మే సంధ్య, చీకటితో పాటు దీపం కూడా తెచ్చుకుంటుంది.

—జూబెర్ట్

* * *

నేటి సమాజంలో రెండురకాల నీతులున్నాయి. ఒకటి బోధిస్తాం కాని ఆచరించం, రెండవది ఆచరిస్తాం కాని పైకి చెప్పం.

—బెర్ట్రాండ్ రసెల్

* * *

మరొకరు శాసించిన మార్గాన వెళ్ళి మంచిని తెలుసుకోవడం కంటే, ఎవరికి నచ్చిన త్రోవని వారు వెళ్ళి చెడుని తెల్సుకోవడమే శ్రేయస్సు.

—డాస్టో విస్కీ

* * *

యుగయుగాలకి క్రొత్త చరిత్ర తయారవుతుంది. యుగయుగాల చరిత్ర క్రొత్త సంప్రదాయాన్ని నెలకొల్పుతుంది, దాన్ని త్రోసి వేయలేం.

—డాక్టర్ రాధాకృష్ణన్

* * *

సేకరణ : అబ్దుల్ ఖాళిక్

దంప్రతులకూ నచ్చితే పై విషయాలు చకచకా సాగిపోతాయి. లేదా సంబంధం తిరిగి పోతుంది.

ఈ విషయాలు మనందరికీ తెలిసినవే అయినా, ఈ సంప్రదాయాన్ని వదలుకోవడానికి వీలు లేదుమరి. నాటకంలో కూడా ఇదంతా వేషధారుల ఆట అని తెలిసే ఉంటుందికదా? అయినా నాటకం చూచుటలో ఏదో ఒక రసం ఉండనే వుంది.

ఇలానే మేముకూడా మా కుమార్తెను తగిన రిహార్సల్ చేయించే మీకు చూపిస్తాము తప్పదు. అంటే మా అమ్మాయి నిజమైన రీతులు, నీతులు, నడతలు వేరు విధంగా వుంటాయని ఒప్పుకున్నట్టే అయింది. అవును మరి, తర్వాత మీరు మాపై తప్పుపెట్టకూడదు కదా?

మీరు వదిహేనవ తేదీ రానున్నారు. సుస్వాగతం. నేను కూడా మీతో కూర్చొని మాట్లాడుతూ "సునీతా, ఆ పళ్ళా అవీ తీసుకురా తల్లీ" అని అమ్మాయిని పిలుస్తాను. ఆమె తల వంచుకొని అడుగులపై అడుగు పెట్టుకొని మీ ఇంటి భాగ్యలక్ష్మిలా వస్తుంది. పళ్ళెం మీ ఎదుట పెట్టి లజ్జావనతయై వెనుదిరిగిపోతుంది. దాని తల్లి దాని చేత కాఫీ కూడా ఇచ్చి పంపిస్తుంది. ఈ సమయ నేను మీకు నా కుమార్తె విద్య, బుద్ధి, యోగ్యతలు గురించి చెప్తూవుంటాను. మీరు కూడా అమ్మాయిని నేరుగా కొన్ని ప్రశ్నలు అడుగుతారు. అది చాలా నాజూకుగా జవాబిస్తుంది.

ఆమె తల వంచుకొని వస్తూండగా మంచి లజ్జాభరణ భూషితురాలుగా మీకు కనిపిస్తుంది. అలా అని గుడ్డిగా నమ్మేయ వద్దంటున్నాను. మీరు అపరిచితులైనందున ఆ సిగ్గు ఎరువు తెచ్చి పెట్టుకొన్నట్టదే. బాగా పరిచయం కలిగిన తర్వాత అలాంటి సిగ్గు వుండదు. మా ఇంటిలో "ఛీ సిగ్గు లేనిదానా" అని ఎన్నిసార్లు తిట్లు తిన్నదో? ఆడవాళ్ళ సహజ సిద్ధమైన సిగ్గు రావలసిన వేళకు వచ్చి తీరుతుందని మట్టుకు మీరు జ్ఞాపకం ఉంచుకొంటే చాలు.

మా కూతురు చాలా మృదుభాషిణిగానూ, అల్ప భాషిణిగానూ మీకు కనిపించవచ్చు. ఇదీ నిజంకాదు. ఇంట్లో దాని మాటలకు అంతూపొంతూ ఉండదు. మా పిల్లలతో మొట్టమొదట ఇదే తగవు ప్రారంభిస్తుంది అందరికీ అక్కకదా? "పెద్దక్క అలవాట్లే ఇంటి పిల్లలందరికీనీ."

"నువుకూడా మాతోపాటు ఫలహారం తీసుకో" అని మీరు చెప్తారనుకొందాం. మేమూ చెప్తామనుకొండి. అదీ కూర్చొని తింటుందనుకొందాం. ఎంతసేపు తిన్నా దాని ప్లేటు అక్షయపాత్రలా తరగకే వుంటుంది. అది చూసి ఈ అమ్మాయిది చాలా చిన్న కడుపు. తనేమీ తినదు, ఇతరులకే ఇచ్చే స్వభావం అని పొరబడిపోకండి. తలిదండ్రులు తమకు లేకున్నా తమ బిడ్డలకు పెట్టాలనే త్యాగం మా అమ్మాయికి ఇంకా రాలేదు. వద్దనలో కొంచెం తేడా వచ్చినా సహించక తనకు తక్కువ, దానికెక్కువ అని తగాదా చేస్తుంది. తను మంచివి పెట్టుకొని చిన్నవాళ్ళకు వేరు చేయడంలోనూ ఈ అమ్మాయి గట్టిదే.

మీ ఎదుట ఒక పాట కూడా పాడుతుంది. ఎంత బాగా పాడిందో అని మెచ్చుకోకండి. అదేదో బలవంతపు పాటే. దానికొక అర్థమూ, తాళమూ ఉండవు. కాని జోలపాట పాడుటకు ఏదో ఒక రాగం తీయగలదని మాత్రం మీరు నమ్మితే చాలులెండి.

ఇక వనితనాన్ని గురించి భలే చురుకు పిల్ల అనీ, పాకకళలో మంచి నేర్పరి అనీ,




మీరువవిచూసిన భక్ష్యాలను అదే స్వయంగా చేసిందనీ మావాళ్ళు చెప్తారనుకొండి. నమ్మకండి. అంతేకాదు, కుట్టుపని తెలుసు, ఎంబ్రాయిడరీ అద్భుతం, తమ్ముడికి చెల్లాయికి గౌను, ఆ రవికెలు అన్నీ మా అమ్మాయిదే వనితనమని మా ఆవిడ మాట వరసలో చెప్పినా వీటిలో సత్యమెంత అంటారా?

పని పాటల్లో ఏది చెయ్యాలన్నా తల్లి నోటినుంచి చాలా తిట్లుతింటూ వుంటుంది. ఇదీ గునుస్తుంది. తగవులాడుతుంది. తండ్రి అంటే కొంచెం భయపడుతుంది కాని, తల్లంటే లక్ష్యంలేదు. అది చేసిన అల్లరి విని నేను కొన్ని సార్లు దండించాను కూడా. ఇప్పటికి వయస్సు ఇరవై అయినా, ఇంకా పిల్ల బుద్ధే. మీరు ఆరగించిన భక్షణాలన్నీ అదే చేసిందంటే, అదొక్కటే చేయలేదనే అర్థం. అవి మంచి రుచిగావుండి

వుంటే నిజంగా దీని తల్లే చేసిందని నమ్మండి.

కుట్టుపని, ఎంబ్రాయిడరీ అంటారా? ప్రారంభంలో వాటిపై చాలా ఉత్సాహం కనబరచింది. రానురాను సోమరితనం వచ్చేసింది. దానిచేత ఏదైనా కుట్టించాలంటే కొన్నిసార్లు దాన్ని ఏడిపించవలసి వుంటుంది. సామాన్య టైలర్ చేసే తప్పుల కన్నా, ఒకటి రెండు అధికం తప్పులే ఇదీ చేస్తుంది. కాని అప్పుడప్పుడూ పొగడుతూ వుంటే బాగానే పని చేస్తుందిలెండి. అలాని ఎక్కువ పొగడి చెడుపకూడదు కదా?

ప్రస్తుతం దీనికి ఇలాంటి పనుల్లో ప్రవేశం మాత్రమే ఉందిగాని, అభివృద్ధి అడుగుపెట్టే ఇంటిలో రావలసిందని తెలుసుకొంటే చాలు.

ఇంకేమంటారా? - నడక—ఆహా, మంచి మందగమనం అని భావించకండి. స్వాభావికంగా కొంచెం ఎగిరినట్టు నడుస్తుంది. పరుగెత్తడం కూడా తెలుసు, కొన్ని వేళల్లో వారగానూ నిలుచుంటుంది, ఒక కాల్లో ఏదో నొప్పివున్నట్టు. నిజానికి అలాంటిదేదీ లేదు. అదొక అలవాటు. కొందరికి బుగ్గపైనో, ముక్కుపైనో వ్రేలాడించే అలవాటులేదూ, అలాంటిది.

అది తిరిగి పోతుంటే నేలదాకా వున్న పొడుగాంటి జడను చూసి, నిజమైన జడ దానికి సగమేననుకొంటారు కదా?

మిగిలిన విషయాల్లో అందరింటి అమ్మాయిల్లాగే మా కుమార్తె ఉంటుంది. నా భార్య మా యింటికి వచ్చేటప్పుడు ఇలాగే వుండేది. గృహిణి అనే భారం పైన పడగా పడగా క్రమంగా ఇంటి సిరిగా వెలుగొందింది.

ఈ విధంగా మా ఇంటికి దరిద్ర దేవతను మీ ఇంటి శ్రీదేవిలాగా చూసి చేసుకోవలసింది మీ భారం. ఏదో మా అమ్మాయి పరాయి వాళ్ళింటికి పోయే త్రోవకు తయారుచేసిపెట్టాము. బహుశా దీనికన్నా అధికం శిక్షణ ఇచ్చుటకు ఏ తలిదండ్రులకూ సాధ్యం కాదనే అనుకొంటాను. ఎందుకంటే అందరి అమ్మాయిలు ఒక అవధిదాకా తల్లింట పెరిగి ఇంకో అవధిలో ముందుకు రావలసింది అత్తగారింటిలోనే కద? అలా ఇంకో ఇంట చొచ్చుకుపోయే మార్దవం అందరు స్త్రీలకూ ఉందని తెలుసుకొంటే మా కుమార్తెను మీ కోడలిగా చేసుకోడానికి అభ్యంతరమేమీ ఉండదు.


ఇలా మీ రాకకు ఎదురు చూస్తున్న

—కన్యాపిత

కామేశ్వరరావు.

★


ఆంధ్రుల సంస్కృతి, చరిత్రలకు ప్రతిబింబాలు




స్క్రిప్ట్ ఆర్ట్స్ వారి సంక్రాంతి కార్డుల సెట్లు

| | | రకానికొకటి చొప్పున | పోస్టేజితో సహా ధర |
|---|---|---|---|
| 1. | సంక్రాంతి లక్ష్మి స్పెషల్ సెట్ | 6 కార్డులు | రు. 10.50 |
| 2. | యువతుల (విద్యార్థినుల) స్పెషల్ సెట్ | 6 కార్డులు | రు. 9.00 |
| 3. | యువకుల (విద్యార్థుల) స్పెషల్ సెట్ | 6 కార్డులు | రు. 9.00 |
| 4. | మహిళల స్పెషల్ సెట్ | 6 కార్డులు | రు. 9.00 |
| 5. | పురుషుల స్పెషల్ సెట్ | 6 కార్డులు | రు. 9.00 |
| 6. | గ్రామస్థుల సెట్ | 9 కార్డులు | రు. 7.50 |
| 7. | బాలికల సెట్ | 9 కార్డులు | రు. 6.00 |
| 8. | బాలుర సెట్ | 9 కార్డులు | రు. 6.00 |
| 9. | ఎస్సార్టెడ్ సెట్ | 9 కార్డులు | రు. 6.00 |

ప్రెజెంటేషన్ స్పెషల్ సెట్లు

పండుగ సందర్భాలలో ఇతర కానుకలకు బదులుగా ఈ సెట్లను ఇస్తే, తీసుకునేవారు వాటిని గ్రీటింగ్ కార్డులుగా పంపుకోవచ్చు. పరమానందం పొందగల కానుకలు.

భక్తిరంజని ప్రెజెంటేషన్ సెట్ 6 కార్డులు-రు. 25.00

సంక్రాంతి ప్రెజెంటేషన్ సెట్ 15 కార్డులు-రు. 30.00

**Cards Crafts Classics**

"Rangam Bros." Buildings
13/1 General Patters Road
Post Box No. 2421 MADRAS-2
Grams: "CARDCRAFTS"

*For overseas enquiries:*

**SCRIPT ARTS**

8 State Bank Street
Post Box No. 2248
MADRAS 600 002 INDIA
Cables: "SCRIPTARTS"
Phones: 85103 81 2208